# దయ కథ

కర్ణుడి చావుకు వెయ్యి కారణాలు! మొత్తానికి భారత యుద్ధంలో అర్జునునిచేత వధించబడ్డాడు! విరథుణ్ణి చంపటం న్యాయం కాదని గొంతుచించుకున్నాడు కర్ణుడు! నువ్వెంత మొత్తుకున్నా, సందు చూసుకుని నిన్ను కడతేర్చడమే మాకు పరధర్మమని వాదించి, కర్ణుడు మళ్ళీ నోరెత్తేలోపునే అర్జునుని బాణం వదలమని ప్రేరేపించాడు కృష్ణుడు. కర్ణుడు నేలకొరిగేడు! ఈకథలో పాండవులు హీరోలు కాబట్టి కథ సుఖాంతమయినట్టే! కాని, కర్ణుడి చావుకు కృష్ణార్జునులు కేవలం నిమిత్తమాత్రులని, అసలైన కారణాలు వేరే చాలా వున్నవంటారు. అవన్నీ క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే పద్దెనిమిది పర్వాలు చదవక తప్పదు! అంత యాతన పడటానికి సామర్థ్యంలేని పామరులు 'ఆడెట్టసత్తె మనకేంటికి, దురమార్గం చేసిండు కాబట్టే సీకుటన్న పెరమాతుముడు చంపించినడు....' అని సరిపెట్టుకుంటారు! సినీమా చూసినా వాళ్ళకు తృప్తినిచ్చేది ఆ పాయింటే!

రాజన్నపాలెం జనసంఖ్యలో ముప్పాతిక వంతు పామరజనమే. మిగతా పాతికశాతం పండితులు కారు. బాగా డబ్బున్నవాళ్ళు! అందుకని యీ తక్కువమంది ఆ ఎక్కువమంది దృష్టిలో పండితులే! రాజన్నపాలెం మునసబు ధర్మారావు ఆ పండితుల్లో ప్రముఖుడు. డబ్బుకు అధికారం తోడవటంతో ప్రాముఖ్యత పెరిగింది. దయార్ద్రహృదయుడని, కరుణాసముద్రుడని, అలాంటివే మరికొన్ని బిరుదులు చుట్టుపక్కల చాలా గ్రామాలలో వ్యాప్తిలో ఉన్నాయి! పనిగట్టుకుని అన్ని బిరుదులు ఆయనకు ఎవరు ధర్మం చేశారో రాజన్నపాలెం పామరజనానికి బొత్తిగా తెలీదు! కానీ ఆ బిరుదుల ప్రభావం మాత్రం వాళ్ళ గుండెల్లో సౌమ్యరసాన్ని నింపేసింది! వాళ్ళ కళ్ళల్లో ఎరుపు చూడాలన్నా, వాళ్ళ నెత్తురులో ఉడుకు పుట్టాలన్నా ధర్మారావులాంటి వాళ్ళ పాండిత్యాన్ని గురించి టీకా తాత్పర్యం చెప్పగలిగిన పామరపండితుడొకడు రాజన్నపాలెంకు అవసరం. అలాంటి అవసరాన్ని గుర్తించిన వాళ్ళు పామరులలో కొద్దిమందే వున్నారు. ఆ కొద్దిమందిలో వీరయ్య ఒకడు.

* * *

ఉదయం ఎనిమిదయ్యే సరికి రాజన్నపాలెం జనమంతా ఇళ్ళకు తాళాలు కొట్టి, వూరికి నాలుగు ఫర్లాంగుల్లో వున్న చలం బావి దగ్గర గుమికూడారు.

ఆ వూరికి అదొక్కటే మంచినీళ్ళ బావి. అగ్రకులాల వాళ్ళకు ప్రత్యేకం! అంటరాని జాతులకు మరో బావి వూరికి అరమైలు దూరంలో వుంది కాని ఆ బావిలోని నీళ్ళు అంత 'మంచి'గా వుండవంటారు తాగే వాళ్ళు.

మునసబు ధర్మారావు చాలా బిజీగా తిరుగు

'అభిమన్యు'

పదిమైళ్ళు నడిచి వెళ్లేసరికి తొమ్మిదికి తక్కువ కాదు. సమయానికి ఆ సబ్ ఇన్స్పెక్టరు వుంటే జవాన్లను తీసుకుని సైకిళ్ళ మీద బయల్దేరి మరో గంటలో రావచ్చు! వాళ్ళొచ్చే దాక మన గతి యింతే, అని జనాన్ని తృప్తిపరిచాడు ధర్మారావు, తన బాధను కూడా వ్యక్త పరుస్తూ.

ఎగబాకుతున్న సూర్యుడు వున్నట్టుండి వేగం పెంచేశాడు. అసలే ఎండాకాలం, నిప్పుల పరదా క్రింద నిల్చున్నట్లుగా తుకతుక లాడి పోతున్నారు జనం. ఆకలి డొక్కల్ని కాలుస్తున్నా, ఎండ నెత్తుల్ని మాడుస్తున్నా పామరజనం ప్రదర్శిస్తున్న కోలాహలానికి ధర్మారావు మనసు వుడికి పోతూంది. ఐనా వాళ్ళ వోపికకు ముసిముసి నవ్వులు విసురుతూ నిల్చున్నాడు. పది నిమిషాలు ఎక్కువ పని చెయ్యండిరా అంటే ఏడుపు ముఖాలు పెట్టే వాళ్ళేనా వీళ్ళు అనిపించింది!

ధర్మారావు అంచనా ప్రకారం పదిగంటల కల్లా సబ్ ఇన్స్పెక్టరు వచ్చేశాడు, నలుగురు జవాన్లను వెంటబెట్టుకుని. జనాన్ని కంట్రోల్ చేసే బాధ్యత జవాన్ల కప్పగించి ఇన్స్పెక్టర్ ధర్మారావుతో సమాలోచన కుపక్రమించాడు. జనం మంత్ర ముగ్ధుల్లా వుండిపోయారు.

ఇన్స్పెక్టర్ ఒకసారి బావిలోకి తొంగి చూసి- 'అబ్బో, చాలా లోతుంది మునసబు గారూ...' అన్నాడు కళ్ళు పెద్దవి చేసి.

'ఔను సార్! ఎవడోగాని మాకు మంచి నీళ్ళ ప్రాప్తం లేకుండా చేశాడు. వాడు చావడానికి యీ బావే దొరికింది! ఇందులోనే తెలుస్తుంది వాడి క్యారక్టర్...' అంటూ నవ్వాడు ధర్మారావు, వికృతంగా.

'చచ్చిన వాడు ఎలాంటివాడో మన కనవ

తున్నాడు బావిచుట్టూ. ఒక్క పురుగును బావిలోకి తొంగిచూడ నివ్వటం లేదు. ముంపులా తోసుకొస్తున్న ప్రజల్ని వంకె కర్రతో దూరంగా పారద్రోలు తున్నాడు. మంత్ర దండంలా పనిచేస్తోంది వంకె కర్ర. పండిత జనం, పామరజనం బావికి యిరు పక్కలా శత్రు సైన్యాల్లా చీలిపోయారు.

ధర్మారావు మూడు, నాలుగు సార్లు బావి లోకి తొంగిచూశాడు ఆరాటం చంపుకోలేక. ఆయన అలా చూసినప్పుడల్లా "ఎవరు, ఎవరు?" అంటూ జనంలో నుంచి ఒకటే రంకెలు. ఒక్క పెదవి విరుపుతో జనానికి సమాధానం చెప్పాడు ధర్మారావు. అన్ని ప్రాణాలు వుసూరు మన్నాయి.

సూర్యుడు చరచర ఎగబాకుతున్నాడు! చద్దికూళ్ళు తిని పొలాలకు పోయే పెద్దలకు, బడికి పోయే పిల్లలకు ఆకలి కరకర ప్రారంభమైంది! పోతపాలతో పెరుగుతున్న పసి పిల్లలు వుండీ వుండి నోళ్ళు తెరుస్తున్నారు! పెద్దల విసుగు, విసుర్లు, పిల్లల ఏడుపులు ధర్మారావు సహనాన్ని కఠినంగా పరీక్షిస్తున్నాయి! పండిత వర్గానికి కాస్త చనువెక్కువుండటాన ధర్మారావును ప్రశ్నలతో వేధిస్తున్నారు. వాళ్ళని కసురుకోవటం 'వాళ్ళ మనిషి'కి యిబ్బందిగా వుంది! పామర జనానికి ఆయన నీడను తొక్కే ధైర్యమే లేదు.

నేనైతే ఏడింటికే పంపాను మోతాదునూ వెట్టివాణ్ణీ. ఆ వెధవలు నిక్కుతూ నీలుగుతూ

సరం. ముందు పీనుగను పైకితీసే ఏర్పాటు చెయ్యండి.' అన్నాడు ఇన్‌స్పెక్టర్ సీరియస్‌గా.

ధర్మారావు మనసు చివుక్కుమంది!

'రడీసార్! మీ కోసమే ఎదురుచూస్తున్నాం...' అని ''ఒరేయ్ పోలిగా దిగండ్రా బావిలోకి...'' అన్నాడు ఆజ్ఞాపిస్తున్నట్లు.

పోలిగాడు మరో మల్లిగాడిని, ఎల్లిగాడిని బావిలోకి దించి, తనూ బాలిగాడు మోకులు పట్టుకుని బావి వొడ్డున నిల్చున్నారు.

పీనుగును బైటికి చేర్చటానికి అర్ధగంట పైన పట్టింది!

'ఎవరు మునసబుగారూ, ఓ మునసొబుగారూ, ఎవుడండి ఆ సచ్చినోడు...'

ఊపిరి సలపకుండా పండిత పామర జనం రకరకాలుగా ప్రశ్నలవర్షం కురిపించ సాగారు. తోపిడీ ఎక్కువయింది. ఒకవూరి జనాన్ని అదుపులో పెట్టటానికి కేవలం నాలుగు లాఠీలకు శక్యం కాకుండా వుంది. అప్పుడు ఇన్‌స్పెక్టర్ రంగంలోకిదిగి 'చార్జ్' అని కళ్ళు ఎర్రచేశాడు. జవాన్లు చేతికందిన వాళ్ళని టపటపమని నాలుగు అంటించటంతో పదడుగులు వెనక్కిపోయి, కిక్కురు మనకుండా నిల్చున్నారు జనమంతా.

ధర్మారావు గుండెలనిండా వూపిరి పీల్చుకుని, స్వరానికి పదునుబెట్టి— 'మహా జనులారా శ్రద్ధగా వినండి. బావిలో చచ్చినోడు వడ్డెర చిన్నోడు. వడ్డెర వీరిగాడి కొడుకు' అని ప్రకటించాడు. జనంలో ఆరాటం తగ్గిపోయి, గుసగుసలు మొదలయ్యాయి! ఆ గుసగుసల కలకలంనుంచి వీరయ్య, అతని భార్య, వాళ్ళ రెండో కొడుకు, ఒక్కగానొక్క కూతురు రివ్వున దూసుకొచ్చి శవం మీదపడ్డారు. వాళ్ళ ఏడుపు పెను తుఫానులా వుంది! అప్పటివరకూ తమాషాగా చూస్తుండిపోయిన జాలిగుండెలు కరిగి, కళ్ళు చమర్చాయి!

వీరయ్య కుటుంబ సభ్యులను పది నిమిషాలు మాత్రం వీలయినంతగా ఏడవనిచ్చి, దూరం జరగమన్నాడు ఇన్‌స్పెక్టర్. ఒక ప్రక్క జనంలో చనిపోయిన చిన్నోడి గుణగణాలగురించి చర్చలు సాగిపోతున్నాయి. పోలీసువారు, మునసబుగారు కలిసి రాతకోతలు పూర్తిచేసుకున్నారు.

'శవాన్ని తాలూకా హాస్పిటల్‌కు తీసుకుపోవాలికద మునసబుగారూ! ఆ ఏర్పాటు చేశారా?' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

'అదెంత సేపు సార్. ఊళ్ళోకివెళ్ళి పావు గంటలో బండికట్టించుకొస్తాను...' అంటూనే తన పాలేరును వెంటబెట్టుకుని గబగబ నాలు గడుగులు వేశాడు. మళ్ళీ ఆనాలుగడుగులు వెనక్కినడవకుండాఅక్కడినుంచే—'ఒరేయ్, వీరిగా నువ్వూ రా రా పనుంది...' అని గట్టిగా పిల్చాడు. సడన్‌గా ఏడుపు మానేసి మునసబుగారిని అనుసరించాడు వీరయ్య.

జనం ఎంత సేపుమాట్లాడుకున్నా చిన్నోడి మంచిని గురించే! బావిలో దూకి చావమని వాడి ముఖాన రాసిపెట్టాడు దేవుడు. పాపం నిండుప్రాణం బలితీసుకున్నాడు. పట్టుమని పాతికేళ్ళులేవు. పాపం! పాపం! పాపం! అంతే! చిన్నోడిచావుకు కారణాలు ఒక్కరూ వూహించటంలేదు! అసలలాంటి రంధ్రాన్వేషణ వాళ్ళకి చేతకాదు. చిన్నోడి చావు, చచ్చినవాడిగురించిన మంచితనం జనానికి ప్రస్తుతం కావలసింది. అంతకు మించి యోచించగల మేధావులుకారు, ధర్మారావు లాగ.

పాలేరుతో బండి కట్టించి పంపి,

వీరయ్యను తన యింట్లోకి తీసుకెళ్ళి మంతనాలు ప్రారంభించాడు. దుఃఖంతో అతని కళ్ళు వాచి, ఎఱ్ఱబడినా పట్టించుకోలేదు.

'చూడు వీరడూ! చిన్నోడు బావిలోదూకి ఎందుకు చచ్చిండో నాకు తెలుసు, మన జనానికీ తెలుసు. పోలీసులకీ తెలిసిపోతది, తాలూకా ఆసుపత్రిలో పోస్ట్ మార్టం అయ్యాక, అంటే చిన్నోడి శవాన్ని చడామడాకోసేసినాక డాక్టరికీ తెలుస్తది ఇంతకీ చెప్పొచ్చేదేవిటంటే, యిది పెద్ద కేసయ్యేట్లుంది! ఎవరో చంపి బావిలో పడేసినట్లు ఋజువుచేస్తరు మన పోలీసువారు, ఆ డాక్టరూ కలిసి. ఇదంతా ఆలోచిస్తే వాడి చావు హత్యకేసుగా మారి, నీ ప్రాణం మీదికొచ్చే ప్రమాదం వుంది! అందుకు తగిన కారణాలుకూడ వున్నయి! తొందరగ ఆలోచించి చెప్పు మరి! ఆలస్యం చేస్తే అవతల ఇనస్పెక్టర్ గొణుక్కుంటాడు....' అని చిన్న వుపన్యాసం యిచ్చాడు ధర్మారావు నిల్చునే, వీరయ్య కర్థమయ్యే భాషలో.

'దొరా, అన్నింటికి తవరే నాకు దిక్కు! ఇప్పుడు నేనేం సెప్పలేను. నా గుండెలవిసిపోతావుండయి నన్ను జేలుకెల్లకుండ రచ్చించండి. సచ్చి తవరి కడుపున పుడతా! తమరి కాల్లట్టుకుంటా...' అని కాళ్ళు పట్టుకున్నాడు వీరయ్య.

'ఛా ఛా తప్పు! భారమంతా నా మీద మోపావుగా! ఇక నీకు భయంలేదుపో! పద పోదాం.'

ధర్మారావు వాయువేగంతో చలం బావి వేపుకు పోతుంటే, అంత వేగాన్ని అందుకోలేకపోయినా, వోపికున్నంతలో పరుగులాంటి నడకకే ప్రయత్నించాడు వీరయ్య.

* * *

## స్టాలిన్ ఎవరు?!...

స్టాలిన్ ఎవరు? అన్న ప్రశ్నకు ఈ దేశంలోనో, ఇంకేదేశంలోనో సరైన సమాధానం లభించకుంటే ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు. ఎందుకంటే, స్టాలిన్ పుట్టి పెరిగిన, అధికారం చలాయించిన సోవియట్ రష్యాలోనే 'స్టాలిన్ ఎవరు?' అన్న ప్రశ్నకు సరైనసమాధానం చెప్పడం లేదట. ఇటీవలే సోవియట్ యూనియన్‌లో అధికారికమైన విజ్ఞాన సర్వస్వం సరికొత్త సంపుటాలు ప్రచురించబడ్డవి. ఈ సంపుటాలలో 'కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులలో ఒకరు' అని మాత్రమే స్టాలిన్‌ను గురించి చెప్పారట; కొన్నాళ్ళయితే, బహుశ, సోవియట్ రష్యా విజ్ఞానసర్వస్వంలో స్టాలిన్ పేరే ఉండక పోవచ్చునని కొందరు అంతర్జాతీయ పరిశీలకుల ఊహాగానం...

చిన్నోడు చనిపోయి వారం దాటింది. వీరయ్య కళ్ళల్లో తడి ఆరిందో లేదో కాని, ఓరోజు సాయంత్రం ధర్మారావు పాలేరు ద్వారా కబురు మాత్రం చేరింది, తనను అర్జంటుగా రమ్మన్నట్లు. కబురు విని కళ్ళు తుడుచుకుని బయల్దేరాడు వీరయ్య.

వెళ్ళేసరికి మునసబు పడకకుర్చీలో పడుకుని ఏవో కాగితాలు చదువుతున్నాడు.

'దండం దొరా...' వీరయ్య దండం పెట్టి క్రింద కూచున్నాడు.

'పాపం చెట్టంత కొడుకుపోతే ఎవరికైనా ఒకనాటికి దుఃఖం తీరేది కాదు వీరడూ.

ఐనా ఎంతకాలమని పస్తు మానుకుంటాం చెప్పు అందుకే యిప్పటికి నిన్ను పిలవనం పాను...' అన్నాడు సానుభూతి కురిపిస్తూ ధర్మారావు.

'తమదయ! ఎట్టనో నామీద కేసుకాకండ రచ్చించినరు. తవరి రునం ఎన్ని జలమ లెత్తినా తీర్చుకోలేను!'

"నా చేతిలో ఏం వుందిరా వీరడూ. అంతా పైవాడి దయ. లేకపోతే ఎంత కేసయి వుండేదో! నీతో పోట్లాడి చిన్నోడు నీ యింట్లోంచి వెళ్ళిపోయెనా! సరిగా పది హేనురోజులు తిరగకముందే బంగారం లాంటి మంచి నీళ్ళబావి పాడు చేశాడు. కూటికి గడవక, కనీసం తాగుడుకన్నాడబ్బు దొరక్క బతుకుమీద రోసి బావిలో దూకి చచ్చినాడని అనుకుందాం! కాని ఇంట్లో నుంచి వెళ్ళగొట్టటం నీ తప్పు! చాలురా, యీ కాస్త పాయింటు చాలు వారికి చిన్నోడి మీద కోపంతో నువ్వే చంపేసి బావిలో పడేసి వుండొచ్చని వూహిస్తారు. వాళ్ళ వూహలకి సాక్ష్యం నిలబెడతారు. డాక్టర్ని కట్టుకుంటారు.! హత్యఅని తేలుస్తారు చివరకు. ఇంత రభస నుంచి తప్పించటానికి నా తల ప్రాణం తోకకొచ్చిందంటే నమ్మ. మనిషిగా పుట్టాక తోటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు దయతో ఎంత శ్రమపడినా తప్పలేదు. నేనూ బాధపడలేదు వీరడూ. కాని ఐదువందలదాకా నల్చుకున్నా యికదా! అదే నా బాధ...,

'ఐ...దు...వొందలా దొ...రా!!' మునసబు మాటలు ముగించీ ముగించకుండానే వీరయ్య గుండెలు బాదుకున్నాడు.

"ఆ సందర్భం అట్టాంటిదిరా. ఎంతైనా వెనకాడకూడదు. నువ్వు క్షేమంగాఉన్నావు. అంతే నాక్కావలసింది! జరిగిందానికి విచారించి ఏం లాభం కాని, ఏదీ ఈ కాగితం మీద వేలిముద్ర పడెయ్ .."

కాగితం క్రిందపెట్టి, స్టాంప్‌పాడ్ తెరిచాడు ధర్మారావు,

'ఏం కాగితం దొరా?' అన్నాడు వీరయ్య భయంగా.

ఎందుకురా అట్టా వణుకుతావు? నాసంగతి నీకు తెలీదూ? ఖర్చయిన ఐదొందలకు, నీ యిల్లు ఖాళీ జాగా తాకట్టుపెట్టుతున్నట్లు నువ్వు నాకు రాసిస్తున్న కాగితం యిది. నీకేదో అన్యాయం చేస్తున్నా ననుకోకు. నీ యింట్లో నువ్వుండొచ్చు. నెలకు పది రూపాయలు అద్దెకడితే చాలు. సంవత్సరం లోగా వడ్డీతోసహా నీ రుణం తీర్చుకో. వీరడూ, యింతకన్నా ఎవరుమాత్రం దయ చూపిస్తారు చెప్పు..." మాటల మధ్యలోనే వీరయ్య ఎడం చేతి బొటన వ్రేలిని స్టాంప్ పాడ్ మీద రుద్ది, కాగితం మీద గట్టిగా ముద్ర వేయించాడు ధర్మారావు.

వీరయ్య కళ్ళల్లో ఒక్కసారి నీళ్ళు పెల్లుబికాయి! సంవత్సరం తర్వాత కాదు, తన జీవితంలోనే తన వెయ్యి రూపాయల ఆస్తిని దక్కించుకోలేడు. తన్ను నిలువునా దోచేశాడు మునసబు పోలీసుల మీద, డాక్టరు మీద అబద్ధాలు చెప్పి తన్ను ముంచేశాడు. ఔను, తనే దగాపడ్డాడు, సర్వనాశనమైనాడు.!

ఆలోచనల రాపిడిలో వీరయ్య మనసు మండిమండి మసైపోలేదు. ఆ మంటల నుంచి ఒక సత్యాన్ని మాత్రం గ్రహించాడు. *